# అర్హత



ఎలిస్వాన్

"ప్రజలారా, కారంచేడు నివాసులారా! నైతిక విలువల్ని సమూలంగా నాశనం చేసి, రాజకీయ నాయకులు తమ ఏహ్యమైన పరిపాలనతో దేశాన్ని ఎంతగా దిగజారుస్తున్నారో మీరందరూ చూస్తూనే ఉన్నారు. అందుకనే ఈసారి మా పార్టీ అత్యున్నతమైన ఆశయాలు గల వ్యక్తుల్నీ, విద్యాధికుల్నీ, సంఘం లో పేరు ప్రతిష్ఠలుండి మచ్చ లేని వ్యక్తుల్నీ అభ్యర్థులుగా నిలబెడ్తోంది. మన కారంచేడుకి సంబంధించినంతవరకూ ఎవర్ని అభ్యర్థిగా నిలబెట్టాలో అర నిముషంలో తేలిపోయింది!

"కారంచేడు ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న సుందరం మాస్టారు మీకందరికీ తెలుసు. తాత తండ్రులు సంపాదించిన లక్షలాది ఆస్తిపాస్తుల్లో వాటా తీసుకోకుండా, అవన్నీ అన్నదమ్ములకీ, అక్క చెల్లెళ్లకు వదిలేసి, స్వయంశక్తితో సంపాదిస్తున్న నాలుగు జీతంరాళ్ళతో జీవితాన్ని అత్యంత సంతృప్తికరంగా గడుపుతున్న నిస్స్వార్థజీవి! ప్రేమించిన యువతి బలీయమైన పరిస్థితుల్లో మరో ఇంటి ఇల్లాలు కావడంతో, ఆజన్మ బ్రహ్మచారిగా ఉండిపోవడం ఆయన గుణశీలతకి నిదర్శనం. ఎందరో మంచి విద్యార్థులాయన దగ్గర విద్యనభ్యసించి పై చదువులు చదివి, మంచి ఉద్యోగాలు సంపాదించి మన కారంచేడు గౌరవాన్ని పెంపొందించారు. ఆయన దళితప్రజల మధ్యకు వెళ్ళి, ప్రత్యేకంగా నిరక్షరాస్యులకి విద్యాబోధన చేసి వారి మన్ననలకు పాత్రులయ్యారు. ఇటువంటి త్యాగశీలి నిస్స్వార్థజీవి, గుణధనుడూ అయిన సుందరం మాస్టారికే మీ ఓట్లు వేసిన ప్రత్యేకంగా ఆయన్ని, తద్వారా మా పార్టీని ఎన్నికల్లో నెగ్గించవలసిందిగా అర్థిస్తున్నాను".

సాంబశివం మైకు ముందర నిల్చుని, ఎలుగెత్తి కావించిన ప్రసంగాన్ని విన్న జనులు హర్షనాదాలూ జయజయధ్వనులూ చేశారు.

ఎన్నికలు జరిగాయి. ఫలితాలు ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి మీసాల కోదండరామయ్యగారు చాలా చాలా ఓట్ల మెజారిటీతో నెగ్గారు! సుందరం మాస్టారు తమ



### మనీష గ్రేట్

మనీషా కొయిరాల వేశ్యల సమస్యలను ఆధారంగా నిర్మిస్తున్న 'మార్కెట్' చిత్రంతో వచ్చిన ధనాన్ని వేశ్యల జీవితాన్ని బాగు చెయ్యాలనుకునే సంస్థలకు విరాళంగా ఇవ్వాలని నిర్ణ యించుకుందట. బాలీవుడ్‌లో మనీషా గొప్ప మనసును తెగపొగిడేస్తున్నారు. (మనీషా నిజంగా గ్రేట్ కదూ!)

అపజయాన్ని చిరునవ్వుతో స్వీకరించి, అధ్యాపక వృత్తిలో మునిగిపోయారు.

మాస్టారి అపజయాన్ని కొందరు తేలికగా తీసుకోలేకపోయారు. సంగతంతా వివరించి ప్రణయ్‌రాయ్‌నీ, వినోద్ దువానీని విశ్లేషణకోసం అడిగితే బావుంటుందని కొంతమంది సూచించారు. ఫలితాలు ప్రకటించిన సమయంలో, రాష్ట్ర రాజధానిలో పనిచేస్తున్న ఓ కారంచేడు యువకుడు సెలవు మీద యింటికొచ్చాడు. వీళ్ళ మాటలు విని "మీరు విశ్లేషణకోసం ఎక్కడికో పరుగులు పెట్టనఖ్ఖర్లేదు! నే చెప్తా వినండి!" అన్నాడు, వాళ్ళు సరేనన్నారు.

"మీరు మీసాల కోదండరామయ్యగారి ఎన్నికల ప్రసంగాల్ని సరిగా విని ఉండరు! మన ఊళ్ళోని జనాలు వాళ్ళంతట వాళ్ళే ఆలోచించి ఓట్లు వేసినా ఊరి పెద్దలమాట విని ఓట్లు వేసినా, లేదా గుంపు నాయకుల ఆజ్ఞ మేరకు ఓట్లు వేసినా చాలా తెలివైన పని చేసి కోదండరామయ్య గార్ని గెలిపించారు.

"ఎందుకంటే, త్యాగబుద్ధితో నిస్స్వార్థంగా తనకి రావల్సిన ఆస్తిపాస్తుల్ని వదులుకున్న పెద్ద మనిషి, కారంచేడుకివ్వవలసిన కాలేజీని పక్క ఊరు మోరంపూడికిచ్చేస్తాడు! తాలూకాకి రావాల్సిన సిమెంట్ ఫ్యాక్టరీ పక్క తాలూకా తన్నుకుపోతుంది! జిల్లాలో పెట్టవలసిన కేంద్రప్రభుత్వ ఆఫీసు మరో జిల్లాకి పోతుంది! నదీ జలాల విషయం పంపిణీలో రాష్ట్రానికి అన్యాయం. జరుగుతుంది! కాశ్మీరు చెయ్యిజారిపోతుంది!

"అదీకాక ఓట్లు వేసి నెగ్గించిన నియోజకవర్గంలోని జనులు, పార్టీ మనుషులూ వ్యక్తిగతమైన, సంఘపరమైన ప్రయోజనాల్ని ఆశించి ఒత్తిళ్ళకి గురిచేస్తారు. అందుకని అంతో ఇంతో స్వార్థమున్న వ్యక్తుల్ని ఎన్నికల్లో నిలబెట్టలేకపోతే ధర్మశీలురైన నాయకులు తమ జనులకీ, ప్రాంతాలకీ, దేశానికీ ఏవిధమైన మేలూ చేయలేరు! కనుకనే సుందరం మాస్టారులాంటి వ్యక్తులు ఎన్నికల్లో....."

నెగ్గలేరనాలా? నెగ్గకూడదనాలా?

❋

## పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికలు

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికలో పాఠకులు పాల్గొనడానికి అవకాశం కల్పించే కొన్ని ప్రత్యేకమైన శీర్షికలను ప్రచురిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

ఈ క్రింద పేర్కొన్న శీర్షికలలో దేనిని గురించైనా పాఠకులు తమ అనుభవాలను అరఠావు పేజీకి మించకుండా వ్రాసి పంపవచ్చును. మాకు అందిన రచనలలో ప్రచురణ యోగ్యంగా వున్నవాటిని స్వీకరించి, పంపినవారి ఫోటో చిరునామాలతో ప్రచురిస్తాము. ప్రచురించిన ప్రతి రచనకు పారితోషికం అందజేస్తాము.

### శీర్షికలు:

1. మరపురాని సంఘటన.
2. మోసపోయిన సందర్భం.
3. కథకాని కథ. (మీ అనుభవంలోని విచిత్రమైన వింత సంఘటన)
4. టెలివిజన్‌లో మీరు చూస్తున్న సీరియల్స్‌పై మీ అభిప్రాయాలు.
5. మీ ప్రాంతంలో ఏం జరుగుతోంది/జరగడంలేదు.
6. నేను చూసిన మొదటి సినిమా.
7. నాకు నచ్చిన ఉద్యోగం/వృత్తి/వ్యాపారం.
8. మా వారితో/ఆవిడతో తొలి పరిచయం.
9. మా ఇంట్లో "చిచ్చర పిడుగు" మీ ఇంట్లో పిల్లలతో జరిగిన మరువలేని అద్భుతమైన అనుభవం.

**మీ రచనలను - సంపాదకుడు, ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రిక, పోస్ట్ బ్యాగ్ నెం.399, మైలాపూర్, చెన్నయ్- 600 004. చిరునామాకు పంపగోరుతున్నాము.**

- సంపాదకుడు